



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 06 ఆగస్టు 2025 పేజీలు 05


### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**భీమిని,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్ తో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో పొందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృశ్య వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునికరించి ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సమయపాలన పాటించాలని తెలిపారు. మండలంలోని మల్లిడి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం నిర్వహణను పరిశీలించారు. మొక్కల నిర్వహణ సక్రమంగా లేనందున పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నర్సరీలో మొక్కల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటేందుకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం లో భాగంగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలను వినియోగించాలని, సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాల పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


### విద్యార్థులకు నాణ్యమైన

## విద్యను అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్



వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారం ఉండేలా పర్యవేక్షించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని నీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు కట్టెల పొయ్యి పై మధ్యాహ్నం భోజనం వండటాన్ని గమనించి రేపటి నుండి గ్యాస్ పైన వంట చేయాలని నిర్వాహకులకు సూచించారు. 7వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులను గణితం సబ్జెక్టులో పలు ప్రశ్నలు అడగడంతో పాటు బోర్డుపై విద్యార్థులతో జవాబులు చేయించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని, విద్యార్థులకు పాఠశాలకు గైర్హాజరు కాకుండా వారి తల్లిదండ్రులతో ప్రతిరోజు మాట్లాడాలని, బడి ఈడు పిల్లలు బడి బయట లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఉదయ్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ బాధితులకు తక్షణమే

### నష్టపరిహారం అందించేందుకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



అట్రాసిటీ బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించి భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఉన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్. సి., ఎస్. టి. అట్రాసిటీ కేసుల సమావేశానికి జిల్లా ఎస్. పి. కాంతిలాల్ సుభాష్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరై జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అట్రాసిటీ బాధితులకు తక్షణమే న్యాయ సహాయం అందించి బాధితులకు భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బాధితులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నెల 30వ తేదీన ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళల అక్రమ రవాణా, జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ, గంజాయి వంటి నిషేధిత పదార్థాలను నియంత్రించేందుకు గ్రామాలలో, కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎస్. పి. మాట్లాడుతూ జిల్లాలో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు 21 కేసులు నమోదు చేయడం జరిగిందని, బాధితులకు నష్టపరిహారం అందించి కేసులు నమోదైన వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అట్రాసిటీ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆదివాసీలు, మహిళలపై లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా పై దృష్టి సారించి ఇలాంటి ఘటనలు జరగకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కేసులు నమోదైన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, కాగజ్ నగర్ డి ఎస్ పి రామానుజం, కమిటీ సభ్యులు రేగుంట కేశవరావు, సిడాం అర్జు, కోబ్రగడే గంగుబాయి, ఇగురపు గణేష్, మహల్కర్ అశోక్, పి. వెంకట్, డి. సి. ఆర్. బి. ఇన్స్పెక్టర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో

## మెరుగైన వైద్యం అందించాలి

### - చించోలి (బి) పల్లె దవాఖానను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సారంగాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :**



సారంగాపూర్ మండలంలోని చించోలి (బి) గ్రామంలో ప్రభుత్వ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ గది, మందుల నిల్వ గది, ఇంజెక్షన్ల గదిని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై అధికారులతో సమీక్షించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే రోగుల వివరాలు, మందుల వినియోగం, నిల్వలు, టీకాలు తదితర వివరాలన్నీ రిజిస్టర్లలో నమోదు చేయాలనీ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో రోగుల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను ముందుగానే సమకూర్చుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది పూర్తి అంకితభావంతో రోగులకు సేవలు అందించాలనీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ప్రైవేటు స్థాయిలో వైద్యం అందుతోందన్న నమ్మకం ప్రజల్లో పెరగాలన్నారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మందులు, ఇంజెక్షన్లు, సెలైన్‌లను పరిశీలించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సే ఉత్తమమని ప్రజలకు వివరించారు. ఆసుపత్రి పరిసరాల్లో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటాలని, ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, వైద్యాధికారి సౌమ్యతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు



**కాసిపేట, ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్ :** కాసిపేట మండలంలోని సోమగూడెం అంగన్వాడి సెంటర్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు చాలా ముఖ్యమని, తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు, అంగన్వాడి టీచర్లు వకుళ దేవి, సుజాత, ఆశా కార్యకర్త కాంతా కుమారి పాల్గొన్నారు.

# ఘనంగా కంది శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**

తాను నిత్యం ప్రజల మధ్యనే ఉంటానని జనం ఆశీస్సులతోనే ఇంతటి అభిమానాన్ని పొందగలిగాగని ఆదిలాబాద్ ముద్దబిడ్డ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం తన పుట్టిన రోజును పురస్కరించుకుని నియోజకవర్గ నలుమూలలనుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు మిత్రులు శ్రేయోభిలాషుల మధ్య ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవాభవన్ లో జరిగిన జన్మదిన వేడుకలలో ఆయన తన సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి సమేతంగా పాల్గొని అందరి శుభాకాంక్షల వెల్లువల మధ్య భారీ కేక్ కట్ చేసారు. అంతకు ముందు అభిమానులు క్యాంపు కార్యాలయ ఆవరణలో కంది శ్రీనివాస రెడ్డి దంపతులను భారీ గజమాలతో సత్కరించారు. అశేషంగా తరలివచ్చిన శ్రేణులు పూలబొకేలు శాలువాలతో తమ అభిమాన నేత కంది శ్రీనివాస రెడ్డి దంపతులను సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తన పుట్టిన రోజుకు తనపై అభిమానంతో ఇంత పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు , అభిమానులకు కంది శ్రీనివాస రెడ్డి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన జన్మదినాన్ని సేవాదినంగా పాటించి పట్టణంలో పలుసామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. ఆదిలాబాద్ నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో ఇంత మంది ప్రజల అభిమానాన్ని సంపాదించడం తనకు ఎనలేని సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు. ఆను ఓడినా గెలిచినా ప్రజల మనిషినే అన్నారు. నియోజక వర్గ ప్రజలకు ఎవరికి ఎలాంటి అవసరమొచ్చిన నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. మనమంతా ఓ కుటుంబంలా కలిసి మెలిసి అనుకున్న లక్ష్యాలను చేరుకుందామన్నారు. నాయకులు కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఇదే ఉత్సాహంతో రానున్న స్థానిక ఎన్నికలలో అంతా కలిసికట్టుగా పని చేసి పార్టీ అభ్యర్ధులను గెలిపించుకుందామన్నారు. తాను ఎల్లప్పుడూ మీ మనిషినే అని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎల్లకాలం ఇలాంటి ఆశీర్వాదం తనపై ఉండాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించి వారికి ఫౌండేషన్ తరపున ప్రశంసా పత్రాలు అందచేసారు. అనంతరం రిమ్స్ ఆవరణలోని గణేష్ మందిరాన్ని కంది శ్రీనివాస రెడ్డి దంపతులు దర్శించి ప్రత్యేక పూజలు చేసారు. రిమ్స్ సత్యసాయి నిత్యాన్నదాన కేంద్రంలో ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం నిర్వహించారు. న్యూహౌజింగ్ బోర్డ్ కాలనీలో ఆయన అభిమానులు చేపట్టిన అన్నదానకేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రిలే దీక్షకు ట్రాన్స్ జెండర్స్ మద్దతు



**జన్నారం, ఆగస్ట్ 05, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ టైగర్ జోన్ లో విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని కోరుతూ జన్నారంలో భూమాచారి, బద్రి నాయక్ లు చేపట్టిన దీక్ష మంగళవారంతో 21 రోజులకు చేరుకుంది. రోజురోజుకు రిలే దీక్షకు ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాలు మద్దతు తెలుపుతున్నారు. మంగళవారం వారసంత రోజు ఏకంగా ట్రాన్స్ జెండర్స్ దీక్షలో కూర్చుని మద్దతు తెలిపారు. ప్రజలందరికీ ఉపయోగపడే సమస్య పరిష్కారం కోసం తామెందుకు మద్దతు తెలపరాదో అనే ఆలోచనతో దీక్ష శిబిరం వద్దకు వచ్చి దీక్షలో కూర్చున్నామని ట్రాన్స్ జెండర్స్ సంజన, బుజ్జి లు తెలిపారు. ట్రాన్స్ జెండర్స్ దీక్షలో కూర్చోవడంతో ఆకర్షణగా నిలిచారు.

## తాంసి పిహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షిష



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**

తాంసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా తాంసిలో డిప్యూట్ చేయబడ్డ ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీకి చెందిన జూనియర్ అసిస్టెంట్ ఎన్.తేజ ఈ నెల 4, 5 తేదీలలో విధులకు ముందస్తు సమాచారం లేకుండా, సంబంధిత వైద్య అధికారి అనుమతి పొందకుండానే గైర్హాజరైనట్లు గుర్తించడం జరిగింది. ఈ క్రమంలో విధుల్లో నిర్లక్ష్యం , అనధికారిక



గైర్హాజరు కారణంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆయనపై తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎన్. తేజ తన గౌర్హాజరుకు సంబంధించి కారణాలు వివరిస్తూ ఒక లిఖితపూర్వక వివరణను నిర్ణీత సమయములోపు సమర్పించాలని, వివరణ సమర్పించడం లో విఫలమైతే, తదుపరి ఎటువంటి నోటీసు లేకుండానే క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని జిల్లా వైద్యాధికారి స్పష్టం చేశారు.

## అక్రమంగా డీజిల్ నిల్వ చేయడంపై 6ఎ కేసు నమోదు



**– జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**

**మంచిర్యాల, సూర్య మేజర్ న్యూస్ :**

సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేయడంపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలిపారు. మంగళవారం తనిఖీలలో భాగంగా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం పరిధిలోని రొమ్మిపూర్ ఆమ్లెట్ గ్రామంలో సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేసిన మెగా ఇంజనీరింగ్ %డ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డీజిల్ బంక్ పై 6ఎ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డీజిల్ బంక్ వారు ఫామ్ – బి అనుమతి లేకుండా అక్రమంగా 8 వేల 141 లీటర్ల డీజిల్ ట్యాంకులలో నిలువ చేశారని, తెలంగాణ పెట్రోలియం ప్రోడక్ట్ 2016 ప్రకారం ఎవరైనా 2 వేల 500 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్ నిల్వ చేసుకున్నవారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి లైసెన్స్ లేకుండా డీజిల్ నిల్వ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పసిపిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం



**ఉట్నూర్ సూర్య మేజర్:**

అప్పుడే పుట్టిన పసిపిల్లలకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని సి. డి. పి. ఓ. అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని పెర్కగూడ కేంద్రంలో తల్లిపాల ఆవశ్యకత, ప్రయోజనాలపై సూపర్ వైజర్ మంజులత, అంగన్వాడి టీచర్ శారదలతో కలిసి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. పసిపిల్లలకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని, తల్లిపాల కారణంగా పిల్లలలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పై తల్లి పాల ప్రభావం అధికంగా ఉంటుందని, పాలు ఎక్కువగా ఉత్పత్తి కావాలంటే ప్రత్యేకమైన పౌష్టికాహారం తీసుకోవాలని, పిల్లలకు పాలు పట్టే విధానాలపై వివరించారు. చిన్నపిల్లల ఆరోగ్యం విషయంలో తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇండ్లు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు ఆహారం ఇచ్చే సమయంలో శుభ్రత పాటించాలని తెలిపారు. పిల్లలు, బాలింతలు, గర్భిణులు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

## సహారా బాధితుల నిరసన

**నస్పూర్, ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ లోని సహారా ఆఫీసు ముందు బాధితుల నిరసన పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టిన పట్టించుకోవడం లేదంటూ కాల పరిమితి దాటి మూడు నెలలు కావస్తున్న, సహారా డిపాజిట్ లను వెంటనే చెల్లించాలని, ప్లే కార్డ్స్ పట్టుకొని సహారా డిపాజిట్ దారులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ, సింగరేణి విశ్రాంత కార్మికులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, సీనియర్ సిటిజన్స్,




పనిచేసే కూలీలు తమ రక్తాన్ని చెమటగా మార్చి, పైసా పైసా జమ చేశామని అన్నారు. లక్షల రూపాయల డబ్బులను, భవిషత్తులో తమ కూతుర్ల పెళ్లిలకు, కొడుకుల చదువులకు, చిన్న ఇల్లు కట్టుకోవడానికి, ఆసరా గా ఉంటాయనే ఉద్దేశం తో సహారా ఇండియా లో డిపాజిట్ చేసినామని అన్నారు. డిపాజిట్ చేసిన పాలిసీలు మెచ్యూరిటీ పూర్తి అయ్యి ఏండ్ల కేండ్లు గడుస్తున్న, మా చెప్పులు అరిగేలా సహారా ఆఫీస్‌ల పొంట, ప్రతిరోజు తిరుగుతున్నామని అన్నారు. ఇప్పటికీ డిపాజిట్ డబ్బులను చెల్లించక పోవడం పట్ల తీవ్ర ఆవేదన తో ఈ కార్యాలయం ముందు నిరసనకు దిగడం జరిగినదని, మా యొక్క డిపాజిట్ లను వెంటనే చెల్లించని యెడల, మా యొక్క కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యలు చేసుకునుడే శరణ్యం అని బాధితులు ఆందోళన వ్యక్తం చేసినారు. కావున సహారా బాధితులను సమస్యల పై, స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు స్పందించి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, సహారా బాధితుల సంఘం నాయకుడు గజెల్లి వెంకటయ్య, సహారా బాధితులు బొద్దున దుర్గయ్య, మాచెర్ల శ్రీనివాస్, మోతె కాంతయ్య, మిట్ట రమాదేవి, డి తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై ఆత్మహత్య

**కాగజ్నగర్ ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణంలో మంగళవారం ఉదయం 4:30 గంటలకు కాగజ్ నగర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద, కాపు వాడ కాగజ్నగర్ కు చెందిన మహమ్మద్ షబ్బీర్ 52 సంవత్సరాలు గత కొంతకాలంగా మద్యానికి బానిసై తన భార్య



పిల్లలతో తరచు గొడవ పడుతూ మనస్థాపానికి గురై, బెల్లంపల్లి నుండి బల్లర్షకు వెళ్లే గూడ్స్ రైలు బండి క్రింద పడి ఆత్మహత్య చేసుకుని మరణించినాడు. కే సురేష్ గౌడ్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కాగజ్నగర్ ఇన్వెస్టిగేషన్ చేసి శవ పంచనామా, శవ పరీక్షల అనంతరం దహన సంస్కారాల నిమిత్తం మృతుని భార్య అయిన అపసర్ బేగం కు షబ్బీర్ మృతదేహాన్ని అప్పగించడం జరిగినది.

### ప్రమాద బీమా సౌకర్యం కలిగిన
## బ్యాంకులోకి ఖాతాను మార్చుకోవాలి

**శ్రీరాంపూర్, ఆగస్టు 05, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు సుమారు 218 మంది యొక్క శాలరీ ఎకౌంటు లను ప్రమాద బీమా సౌకర్యము కలిగిన బ్యాంకులలో కాకుండా, ఇతర బ్యాంకులలో వారి యొక్క శాలరీ ఖాతాను కొనసాగిస్తున్నారు. దీనివలన ఉద్యోగులకు ఎప్పుడైనా ప్రమాదం జరిగినప్పుడు కలిగే ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుంది. కావున ఎవరైతే శాలరీ ఎకౌంటు ఇతర బ్యాంకులలో కొనసాగిస్తున్నారో వారు వెంటనే వారి శాలరీ ఖాతాను ఈ క్రింద తెలిపిన బ్యాంకులలో ఏదైనా ఒక బ్యాంకులో తీసుకోవాలని కోరడమైనది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ అఫ్ బరోడ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ లోకి శాలరీ అకౌంటును పైన తెలిపిన ఏ బ్యాంకుకు కూడ మార్చుకోనట్లయితే ప్రమాదవశాత్తు ఏదైన జరిగితే, వారి కుటుంబానికి బ్యాంకు నుండి ఎటువంటి ప్రమాద భీమా సొమ్ము చెల్లించబడదు. కావున సాలరీ అకౌంటును ప్రమాద భీమా సౌకర్యము కలిగిన ఏదైనా బ్యాంకుకు మార్చుకోగలరని కోరడమైనది.

## నూతన ఎస్ ఐ సాయి ని కలిసిన పాత్రికేయులు

**నేరడిగొండ ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్సై సాయిని



పాత్రికేయులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. ఎస్ఐని కలిసిన పాత్రికేయులు రాథోడ్ దేవిదాస్, ఈర్ల ఎర్రన్న, కొత్తూరు ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎరుకల ప్రజా సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గా రెవెల్లి ఓదెలు ఏకగ్రీవ ఎన్నిక

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 04, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల శ్రీరాంపూర్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా మాజీ కౌన్సిలర్ రేవెల్లి ఓదెలు ని ఏకగ్రీవ ఎన్నిక చేసి నియమక పత్రాలు అందజేసిన తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి నూతనంగా ఎన్నికైన రెవెల్లి ఓదెలు మాట్లాడుతూ.. ఎరుకల జాతి చైతన్యం కోసం ఎరుకల ప్రజా సమితి %ు% ఎరుకల మహిళా సమితి బలోపేతం కోసం ఎరుకల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి సోషల్ మీడియా రాష్ట్ర



కన్వీనర్ మొగిలి శేఖర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నడిగడ్డ కుమారస్వామి ఉండాడి వెంకటేష్ మహిళ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుర్ర రజిత తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఉంద్రాల ఎల్లయ్య మంచిర్యాల జిల్లా నాయకులు రెవెల్లి ఓదెలు ఉంద్రాల సంతోష్ దుగ్యాల రవి కుమార్ ఉంద్రాల సంతోష్ ఉంద్రాల బక్కయ్య కెమసారం సమ్మయ్య జగన్నాధుల సంతోష్ దుగ్యాల రవికుమార్ జగన్నాధుల ప్రభుదేవ్ దుగ్యల సుభాష్ జగన్నాధు పాల్గొన్నారు.

### కుబీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు
## మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం

**కుబీర్, ఆగస్ట్ 05, సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు గురించి ఎస్.జె. డబ్ల్యూ.హెచ్.ఆర్.సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిగరెట్,గుట్కా,గంజాయి,బీడీ, కోకయిన్ వంటి




వ్యసనాలకు యువత ఆకర్షితులైతే, శారీరక,మానసిక రోగాలకు గురికావాల్సి వస్తుందని, తల్లిదండ్రులు ఆర్థికంగా గురవుతారని, గంపెడు ఆశలు మనపై పెట్టుకుని, మనల్ని చదివిస్తున్న విషయం అందరూ గుర్తించి చక్కగా చదువుకోవాలని తెలియజేశారు.నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్ మాట్లాడుతూ"తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు పుట్టనేమి వాడు గిట్టనేమి"అంటూ తల్లిదండ్రులపై, గురువులపై విద్యార్థులకు గౌరవం ఉండాలని తెలియజేశారు.ముథోల్ తాలూకా వైస్ చైర్మన్ వాల్కోడ్ పెంటాజీ మ్యాజిక్ %ు% మ్యూజిక్ రూపంలో విద్యార్థులు ఎలా చెడిపోతారో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ కుబీర్ మండల విద్యా కమిటీ సభ్యులు నాగేష్ మాట్లాడుతూ ఎస్.జె. డబ్ల్యూ.హెచ్.ఆర్.సి ఆర్గనైజేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు.వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్ల గంగాధర్ మాట్లాడుతూ ఆర్గనైజేషన్ ప్రతినిధులు మా పాఠశాలను ఎంచుకొని, విద్యార్థులకు చక్కటి సందేశాన్ని ఇవ్వడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

### 33 సార్లు రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న
## మాజీ సర్పంచ్ రాందాస్

**భైంసా టౌన్,ఆగస్ట్ 05,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ఏరియా ఆసుపత్రిలో గీత అనే మహిళకు బీ పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరంగా ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశినాథ్ హమారా సహారా యూత్ రాష్ట్ర



అధ్యక్షులు అయూబ్ అహ్మద్ కు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించారు.ఆయూబ్ వెంటనే తమ వాట్సాప్ గ్రూప్ లో ఈ సమాచారం పంచుకున్నారు.అదే సమయంలో ఈ సమాచారాన్ని గమనించిన మంజ్రీ గ్రామ మాజీ సర్పంచ్ రాందాస్ ఆలస్యం చేయకుండా స్పందించి, ఏరియా ఆసుపత్రి రక్తనిధి కేంద్రానికి వచ్చి, తాను 33వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటారు.ఇంతవరకూ 33 సార్లు రక్తదానం చేసిన రాందాస్ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఉంటారు.ఈ సందర్భంగా హమారా సహారా యూత్ రాష్ట్ర అధ్యక్షులు అయూబ్ అహ్మద్ మాట్లాడుతూ 33 సార్లు రక్తదానం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న రాందాస్ సేవలు అభినందనీయమని కొనియాడారు.

## మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

**శ్రీరాంపూర్, ఆగస్టు 05, సూర్యాపేట న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖ చైర్మన్ కే భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ




సభ్యులు, రక్త నిధి కేంద్ర ఇన్చార్జ్ వి. మధుసూదన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుతం రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వల కొరత కారణంగా రక్తదాన శిబిరాల నిర్వహణకు సహకరించ వలసినదిగా వినతి పత్రాన్ని అందజేసినారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సొసైటీ వారు మంచిర్యాలలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, వారికి సింగరేణి సంస్థ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఆడే గజేందర్

**నేరడిగొండ ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్**

మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా చేసుకోవాలని, వారం వారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు వస్తాయని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు. చింతగూడ బండ్లగూడ నంద్యాల తాండ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విడుదలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. గత పది సంవత్సరాలుగా మండలానికి ఒక్క ఇల్లు కూడా బిఆర్ఎస్ పార్టీ ఇవ్వలేదని, మాయ మాటలు చెప్పి పదవులు అనుభవించారని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి ఇంటి నిర్మాణ పనులు పరిశీలించారు. బోథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తీత్రే నారాయణ సింగ్,



మాజీ ఎంపీపీ ప్రేమ్ సింగ్, ఎలేటి రాజశేఖర్ రెడ్డి, సాబ్లె కైలాస్, బోథ్ ఆత్మ డైరెక్టర్ సాబ్లె అందు సింగ్, డైరెక్టర్ పులి సురేష్, సాబ్లె కేవల్ సింగ్, గంగారం,రెడ్డి,పటేల్ భీమ్ రావ్,లక్ష్మణ్ ఊతం సింగ్,సర్దార్ సింగ్, ఇందల్ సింగ్, అంబు, ఆశుపటేల్, భీమ్రావు పోతారెడ్డి, ఎండి సద్దాం మౌలానా సంతోష్, భూమన్న,తదితరులు ఉన్నారు.

### బస్టాండ్ ఆవరణలో ప్రయణీకుల సౌకర్యార్థం రాఖీ కౌంటర్
## -డీఎం.పండరీ

**నిర్మల్ ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్**

దూర ప్రాంతాలకు సోదరులకు రాఖీ కట్టడానికి వెళ్లలేని సోదరీమణుల కొరకు నిర్మల్ బస్టాండ్‌లో ఆర్టీసీ ప్రత్యేక రాఖీ కౌంటర్ ను ఏర్పాటు



చేసింది.కార్గో ద్వారా రాఖీలు పంపడానికి ఈ సౌకర్యం కలిపిస్తున్నట్లు డిపోమేనేజర్ తెలిపారు. ఈ కౌంటర్ దగ్గరకు వచ్చి బుక్ చేసినచో మీ రాఖీలు వేగంగా భద్రంగా చెర వేస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కిషోర్, స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి, కంట్రోలర్లు పి.ఆర్.గోపాల్, గజపతి ఉన్నారు.

సూర్య www.suryaa.com



### అంతా మా ఇష్టం...

## ఉపాధ్యాయుల సర్దుబాటులో గందరగోళం

### -కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయ సంఘాలు

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల నిర్మల్ జిల్లాలో జరిగిన 126 మంది ఉపాధ్యాయుల సర్దుబాటు కమిటీ సభ్యుల ఇష్టానుసారం జరిగిందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపించినారు. నిబంధనలను పాటించకుండా సర్దుబాటు చేయడంతో, సర్దుబాటు గందరగోళంగా మారిందని వారు అన్నారు. ఈ సర్దుబాటులో అనేక పాఠశాలలకు అన్యాయం జరిగిందని వారు వాపోయారు. దస్తురాబాద్ బయోసైన్స్ ఉపాధ్యాయుడిని అంబారిపేటకు పంపవలసి ఉండగా, ఎంఈఓ తన సొంత మండలమైన దిలావర్పూర్ లోని గుండంపల్లి జెడ్ పి హెచ్ ఎస్ కు సర్దుబాటు చేశారని అన్నారు. జిల్లాలోని అత్యధిక విద్యార్థుల సంఖ్య గల మస్కాపూర్ పాఠశాలకు కేవలం ముగ్గురిని మాత్రమే పంపినారని అన్నారు.మస్కాపూర్ కు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ అవసరం ఉన్న



కేటాయించలేదని అన్నారు. దస్తురాబాద్ మండలంలోని సీనియర్ ఉపాధ్యాయుడు నాట్ విల్లింగ్ ఇచ్చినా కూడా అతన్ని రిలీవ్ చేసి జూనియర్ ఉపాధ్యాయుని అక్కడ కొనసాగించడం ఏమిటి అన్నారు. లక్ష్మణ చందా జెడ్పి పాఠశాలలో 336 మంది విద్యార్థులకు ఇద్దరు సోషల్ టీచర్లు సరిపోతారు కానీ పలుకుబడితో వచ్చిన ఉపాధ్యాయురాలు కోసం మరో సీనియర్ ఉపాధ్యాయురాలని బావాపూర్ కు సర్దుబాటు చేసినారు.జిల్లా కేంద్రంలోని సోమవార్ పేట్ పాఠశాలలో మూడు మీడియం లలో 440 మంది విద్యార్థులు ఉండగా, అక్కడి నుండి ఇద్దరినీ వేరే పాఠశాలకు పంపడం ఏమిటని అన్నారు. మామడ మండలంలోని కొరటికల్ పాఠశాలలో ఇద్దరు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్లు, పొనకల్ జెడ్పి ఉన్నత పాఠశాలలో నలుగురు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్లు ఉండగా, దస్తురాబాద్ మండలంలోని మల్లాపూర్ పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ను డిప్యూటేషన్ పై మామడ ఉర్దూ మీడియం పాఠశాలకు పంపడం ఏమిటని ధ్వజమెత్తినారు. మామడ,పొనకల్ లలో అదనంగా ఉన్న ముగ్గురు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్లను మామడ ఉర్దూ మీడియం పాఠశాలకు పంపకుండా, దస్తురాబాద్ నుండి పంపడం ఏమిటని అంటున్నారు. కొరటికల్ పాఠశాలలో 220 మంది విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుకు ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు ఉన్నారు. వారిలో నుండి ఏ ఒక్కరిని కూడా వేరే పాఠశాలకు సర్దుబాటు చేయలేదు. బాసర ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం నుండి ఇంటర్ డీఎడ్ చదివిన ఉపాధ్యాయురాలిని కావాలని నిబంధనలకు విరుద్ధంగా హై స్కూల్ కు సర్దుబాటు చేయడం, సోషల్ బోధించాలని ఆమెపై ఒత్తిడి తేవడం ఏమిటని అంటున్నారు. ఈ ఉదాహరణలే కాక ఇంకా చాలా ఉన్నాయని అన్నారు. కమిటీ మెంబర్లు, ఎంఈఓ లు నిబంధనలకు విరుద్ధంగా సర్దుబాటు చేయడం వెనుక దాగి ఉన్న రహస్యమును బట్టబయలు చేయాలని వారు డిమాండ్ చేసినారు. అంతా మా ఇష్టం, మేమే రాజులం మేమే మంత్రులం, మా ఇష్టం వచ్చిన రీతిలో సర్దుబాటు చేస్తాం, ఏం చేస్తారో చేసుకోంఢ్రి అంటూ నిబంధనలను తుంగలో తొక్కి గంగలో కలిపిన కమిటీ మెంబర్లపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, ఎస్ టి యు, టిఎస్పిటిఏ ఉపాధ్యాయ సంఘాలు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కమిటీ సభ్యుల పై చర్యలు తీసుకోవాలి... భుక్య రాజేష్ నాయక్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఉపాధ్యాయుల సర్దుబాటులో నిబంధనలను పాటించకుండా ఇష్టాను రీతిన సర్దుబాటు చేసిన కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలి.

### జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు

## పోలీస్ కటౌట్లతో ఏర్పాట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహల్

**నేరడిగొండ ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లాలో జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రమాదాల నియంత్రణకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దూర దృష్టి ఆలోచనతో జాతీయ రహదారి 44 పై పోలీస్ కటౌట్లను ఏర్పాటు చేశారు. అదిలాబాదు నుండి నిర్మల్ వెళ్లే రా జాతీయ రహదారి మేకల గండి వద్ద పోలీస్ కటౌట్ డయల్ 100 కటౌట్లను ఏర్పాటుచారు. పోలీస్ కటౌట్లను చూసి వాహనదారులు స్పీడు తగ్గించి ప్రమాదాలను బారిన పడకుండా ఉంటారని అన్నారు. నేరడిగొండ మండల బంధం ఎక్స్ పోలీస్ కటౌట్ వాహనం ఏర్పాటు చేశారు. పోలీస్ కటౌట్లను చూసి వాహనదారులు స్పీడు తగ్గించి ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని తెలియజేశారు. వాహనదారులు హెల్మెట్ ధరిస్తారని, ఈ కటౌట్లతోనైన ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. జిల్లా పోలీసులు ప్రజలకు వినూత రీతిలో సేవలందిస్తూ తమదైన శైలిలో జిల్లా ప్రజలకు చేరు అవుతుందని తెలిపారు. ఇకనైనా వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెల్మెట్ కచ్చితంగా ధరించాలని జిల్లా ఎస్పీ మహాజన్ తెలిపారు.



### బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో

## ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామస్తులు

నేరడిగొండ ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్

ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామస్తులు నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో మంగళవారం బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువాలు వేసుకొని పార్టీలో చేరారు.



ధరంపులి గ్రామస్తులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన అభివృద్ధి చూసి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి న సంవత్సర కాలంలో రైతులకు రుణమాఫీ, రైతులకు 500 బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉద్యోగుల భర్తీ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ , రాజు ఆరోగ్య శ్రీ పథకం కింద 5 లక్షలు నుండి పది లక్షలకు పెంపు, సబ్సిడీ గ్యాస్,ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు, పేదల కోసం సన్న బియ్యం లాంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ పాటిల్, ఆత్మ డైరెక్టర్ కదం శివ, మాజీ ఎంపీటీసీ మహేందర్, యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, ఎండి సద్దాం వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

### గద్దెరేగడిలో యువకుడిపై దాడి చేసిన

## పధాన నిందితుడు అరెస్ట్

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### సీఐ శశిధర్ రెడ్డి

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 05, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి మండలం గద్దెరేగడిలోని భవాని రెస్టారెంట్ వద్ద ఓ యువకుడిపై దాడికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు. కేసు వివరాల్లోకి వెళితే, ఈ నెల 03వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో, గద్దెరేగడికి చెందిన ఊటూరి హరీష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ భవాని రెస్టారెంట్ వద్దకు వెళ్ళాడు. అక్కడ ఉన్న పంగ శ్రీధర్ తన స్నేహితులైన కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతిలతో కలిసి ఘర్షణపడి హరీష్‌పై దాడికి పాల్పడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో పాత నేరచరిత్ర కలిగిన ప్రధాన నిందితుడు పంగ శ్రీధర్ ఏ బొక్కలగుట్ట శ్రీధర్‌ను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచామని సీఐ వెల్లడించారు. పంగ శ్రీధర్ ఏ బొక్కలగుట్ట శ్రీధర్ అనే వ్యక్తిపై గతంలో పలు కేసులు నమోదు కాగా అతనిపై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కూడా ఓపెన్ చేయడం జరిగింది. పరారీలో ఉన్న మిగతా ఇద్దరు నిందితులు కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

### కాలేశ్వరం ప్రాజెక్ట్ పై హరీష్ రావు పవర్ పాయింట్

## పజెంటేషన్ వీక్షించిన బీఆర్ఎస్ శ్రేణులు

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 05, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశానుసారం కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో ప్రతిపక్షం పై తెలంగాణ వ్యతిరేక మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పిగొట్టే క్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఈరోజు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) రూపంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ ని మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం (నస్పూర్) లో ఏర్పాటు చేసిన ఎల్ ఇ డి స్క్రీన్ లో చూస్తున్న చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రాజారమేష్ క్యాతనపల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు జిలకర మహేష్, పోగుల మల్లన్న, గడ్డం రాజు, ఎల్లబెల్లి మూర్తి, ఓదెలు, నాయకులు గాజుల చంద్రకిరణ్ ,మీనయ్య,చంద్రమౌళి,చరణ్, శివ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రైవేట్ హాస్పిటల్, మెడికల్స్ లను

## తనిఖీ చేయాలని వినతి పత్రం

**భైంసా టౌన్,ఆగస్ట్ 05,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా సాగుతున్న వైద్య సేవల పట్ల తక్షణ చర్యలు చేపట్టాలని,అలాగే



ప్రైవేట్ ఆస్పత్రుల్లో నడుపుతున్న వైద్యులు తాము చదువుతున్న ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు కనిపించే విధంగా ఆసుపత్రిలో ఉంచాలని జాతీయ మానవ హక్కుల కమిటీ భైంసా చైర్మన్ సుంకేట మహేష్ బాబు,నిర్మల్ జిల్లా చైర్మన్ ముద్దం విక్రమ్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో కు వినతి పత్రం అందించారు.అలాగే జీరో బిల్స్ మరియు మెడికల్ చార్జెస్ విపరీతంగా పేషంట్స్ దగ్గర నుండి లాగుతున్నారనీ తెలిపారు.ప్రభుత్వ హాస్పిటల్ నుండి రోగులను వేరే ప్రయివేట్ హాస్పిటల్స్ కు రిఫర్ చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని అట్టి ఆసుపత్రుల పైన వైద్యులపైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## రైతుల పట్ల కాంగ్రెస్ తీరు మార్చుకోవాలి

### -బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**లక్షెట్టిపేట, ఆగష్టు 05, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల తన తీరును మార్చుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు మండిపడ్డారు. మంగళవారం పట్టణంలోని ఎస్ పీ ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనానికి హాజరై మాట్లాడారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో యూరియా కొరత పేరుతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసినట్లు తెలిపారు. రైతు బంధు ఎంతమంది రైతులకు ఇచ్చారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పగలరా? అని విమర్శించారు. రైతుల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు రైతాంగం నడ్డి విరిచే పనులు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన తెలంగాణలోని ప్రతి రైతు కుటుంబానికి చేరిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళబొల్లి హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిందని ఏద్దేవా చేశారు. అంతకుముందు పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ రుణమాఫీ చేయకపోవడం వలననే రైతుల ఆత్మహత్యలు పెరిగినట్లు వివరించారు.రైతులు ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. అంతేకాకుండా కౌలు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేశ్వర్ గౌడ్, వేరేబెల్లి రఘునాథ్, గోమాస శ్రీనివాస్,కొమురయ్య, వెంకటేష్ నేత,శ్రీదేవి,హరిగోపాల్,నాగి రెడ్డి, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మత్స్యకారుల ఆదాయం పెంచే లక్ష్యంతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం పై అవగాహన కార్యక్రమం

**నిర్మల్ ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో మత్స్యకారుల ఆదాయం పెంచే లక్ష్యంతో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పీఎం ఎం ఎస్ వై)పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనకాపూర్, అబ్దుల్లాపూర్ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. కిసాన్ క్రెడిట్ కార్డులు, మత్స్యకార సంఘాలకు చెరువుల అభివృద్ధికి రుణాలు, మహిళలలకు మత్స్య వ్యవసాయానికి ఆర్థిక సాయం. వెసెల్స్, వలలు, ట్రాలర్ల కోసం బ్యాంకు రుణాలు తదితర అంశాలపై ఎల్ డి ఎం అవగాహాన కల్పించారు. ప్రైవేట్ వడ్డీదారుల వద్దకు వెళ్లకుండా బ్యాంకుల నుండి రుణాలు పొందాలని ఆయన కోరారు.





# విద్యార్థులకు గుణాత్మకమైన విద్య ఎంతో అవసరం

**– డిఈవో యాదయ్య**

**జన్నారం, ఆగస్ట్ 05, సూర్య మేజర్ న్యూస్ :**



విద్యార్థులకు గుణాత్మకమైన, శాస్త్రీయమైన, సాంకేతికమైన విద్యను అందించడంతో ఉన్నత శిఖరాలకు ఎదగడానికి దోహదపడుతుందని మంచిర్యాల డిఈఓ యాదయ్య అన్నారు. మంగళవారం జన్నారం మండలం కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాల తో పాటు కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఈఓ యాదయ్య సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో దిక్సూచి ఫౌండేషన్ ద్వారా అమెరికా నుండి తరగతుల బోధన చేయడం హర్షించదగ్గ విషయమని, విద్యార్థులకు దిక్సూచి ఫౌండేషన్ వారు ఈ అవకాశం కల్పించడం గర్వకారణం అన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులు ఆంగ్ల భాషలో మాట్లాడుతుండటం ఉపాధ్యాయుల కృషి అని రకంగా ఎప్పటికీ కొనసాగించాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు అలాగే ప్రగతి పై పార్వతి ఆరా తీశారు. పదవ తరగతిలో డిజిటల్ తరగతులను బోధిస్తున్న విధానాన్ని యాదయ్య పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం లో భాగంగా మొక్కలను నాటారు. ఈ పాఠశాల నుంచి ప్రతి సంవత్సరం చక్కటి ఫలితాలు రావడం ఆనందకరమన్నారు. ఆయన వెంట ఎంఈఓ విజయ్ కుమార్, జిల్లా సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ మూర్తి, చౌదరి, పాఠశాల హెచ్ఎం గుండ రాజన్న, ఉపాధ్యాయులు దాముఖ కమలాకర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుధాకర్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజన్న, మధుసూదన్, రాంటెంకి శ్రీనివాస్, గీత తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యల సాధనకై నిరంతర పోరాటం



**-టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు**

**ఖానాపూర్, ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్ :**

జర్నలిస్టుల సమస్యల సాధనకై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు అన్నారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఆదేశాల మేరకు మంగళవారం ఖానాపూర్ లో ఏర్పాటు చేసిన స్థానిక జర్నలిస్టుల సమావేశంలో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్ట్ లు స్వచ్ఛందంగా సంఘంలో చేరి నూతన సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన హక్కులు,డిమాండ్ల సాధనకు నిర్దిష్ట కార్యాచరణతో సమిష్టిగా ముందుకెళ్లాలని తెలిపారు. నిర్మల్ జిల్లా లోని అన్ని మండలాల్లో మన యూనియన్ సభ్యులు ఉండేలా సభ్యత్వం నమోదు చేయాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారదులుగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధాన సమస్యలైన జర్నలిస్టుల జీవిత భీమా, వైద్యం సదుపాయం, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య పొందేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేలా సంఘం కృషి చేస్తుందని అన్నారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పాతికేయులు శ్రీనివాస చారి, శేషగిరి రాజు, ఆనంద శంకర్, రాజేశ్వర్, కౌసర్, రాజేశ్వర్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన రక్షణ చర్యలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ సూర్య మేజర్ న్యూస్ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన రక్షణ చర్యలు అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదాము వద్ద రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద ప్రతిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నిత్యం పహారా కాచేలా చర్యలు తీసుకుంటున్నామని, గోదాము చుట్టూ సి. సి. కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రక్షణ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం ఉపతహసిల్దార్ శ్యాంలాల్, సీనియర్ అసిస్టెంట్ ముసావిర్ హుస్సేన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జాన్సన్ నాయక్ క్యాంప్ ఆఫీస్ లో రాఖీ సంబరాలు



ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :ఖానాపూర్ పట్టణంలోని జాన్సన్ నాయక్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రోజున బిఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జి జాన్సన్ నాయక్ కు రక్ష బంధన్ పండగను పురస్కరించుకుని ఖానాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ సంకీర్తన సుమన్ రాఖీ కట్టి , జాన్సన్ నాయక్ కి రాఖీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు రాఖీ కట్టించుకుని, స్వీట్లు తిని, పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ అన్న చెల్లెళ్ళు,అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకొనే పండగనే రాఖీ పండుగ అని అన్నారు. అనంతరం నియోజక వర్గ ప్రజలకి పండగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఇందులో కారింగుల సుమన్, గౌరికర్ రాజు, శ్రవణ్ , తదితర నాయకులు ఉన్నారు.

# సంపూర్ణత అభియాన్ లో పురస్కారం పొందిన ప్రాజెక్టు అధికారికి అభినందనలు

**ఉట్నూర్ సూర్య మేజర్:**




ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలులో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ – ఉట్నూర్ అత్యుత్తమంగా నిలిచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో గల దర్బార్ మందిరంలో గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం పొందిన ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తాను మంగళవారం కార్యాలయ పరిపాలన అధికారి, సిబ్బంది సన్మానించి అభినందనలు తెలిపారు. సంపూర్ణత అభియాన్ లో భాగంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి సంక్షేమ ఫలాలు అందించడంలో అత్యుత్తమ సేవలు అందించడంతో పురస్కారం పొందారని తెలిపారు.

# ఇద్దరు అరెస్ట్

**కాసిపేట, ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలంలోని కోమటి చేను గ్రామానికి చెందిన రామటెంకి శివరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం ఇద్దరిని అరెస్టు చేసినట్లు కాసిపేట ఎస్సై ఆంజనేయులు తెలిపారు. శివరాం పైన కోమటిచెను గ్రామానికి చెందిన జాడి రవి, అతని కొడుకు జాడి సాయికుమార్ లు జూలై నెల 25వ తేదీన కత్తితో దాడి చేసి గాయపరిచారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తునంతరం రవి, సాయి కుమార్ లను అరెస్టు చేసినట్లు కాసిపేట ఎస్సై ఆంజనేయులు తెలిపారు.




# విద్యార్థులకు బ్యాగులు, పలక లు అందజేత

**కాసిపేట, ఆగస్టు 5,**

**సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామం రాంపూర్ ఐటిడిఏ పాఠశాల విద్యార్థులకు మాదిగ హక్కుల దండోరా సంఘం ద్వారా విద్యార్థులకు బ్యాగులు, పలకలు, పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. అలాగే ముగ్గురు విద్యార్థులకు చెప్పులు కూడా ఇచ్చారు. కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా మండల అధ్యక్షుడు అటుక పురం రమేష్, పెద్ద నరసయ్య, చొప్పదండి వెంకటేష్, తాండ్ర నవీన్, కొత్తూరు నరసయ్య, కర్రావుల సాయి, ఉపాధ్యాయులు సత్తయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

